భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: భవన, ఇతరనిర్మాణ కార్మికులు కోసం పెట్టిన సంక్షేమ బోర్డు ను తక్షణమే పునరుద్దరణ చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్ డి వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏవో గంగాధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో మన దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ ఆదుకో వడానికి కార్మికుల కోసం ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకొని సంక్షేమ కార్డులు పొంది సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉన్నారన్నారు. అయితే ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి సంక్షేమ బోర్డు నుండి పవర్ ఫైనాన్స్ పేరుతో కార్పొరేషన్లకు దారిన మళ్లించుకున్న నిధులను వెంటనే బోర్డు నందు జమ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డును సరైన గాడిలో పెట్టి సక్రమంగా నడిపించి కార్మికులను ఆదుకోవాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్స్ వెంటనే పరిష్కారం చేయాలని లక్ష్మణ కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్ని చిన్న, సి.హెచ్. అప్పలనాయుడు, సిరా అప్పలరాజు,, అల్లం శంకర్, బందారు వెంకటేష్, నర్సింగరావు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ అమ్మవారి పండగ

విశాలాంధ్ర - పరవాడ: రావాడ పంచాయతీ బొట్టవానిపాలెంలో మరిడి మాంబ అమ్మవారి పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కులు తీర్చుకున్నారు. మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణమూర్తి, మాజీ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ అట్టా సన్యాసప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. నాయకులు ఇందల కొండలరావు, సారిపల్లి జోగినాయుడు, పైలా చినక్కునాయుడు, గ్రామ పెద్దలు కారుకొండ కొండయ్య, మొల్లి గంగాధర్, కా నరేష్, నంబారి రమణ, సారిపల్లి ఆనంద్, పక్కుర్తి సన్యాసిరావు, మొల్లి అప్పలరాజు, మొల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖలో పదవి విరమణ చేసిన వారికి సత్కారం

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: నగర పోలీసు శాఖలో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన ఎ.సి.పి, ఆఫీస్ సూపరింటెండెంట్, ఇద్దరు హెచ్.సిలను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ సీపీ కార్యాలయానికి ఆహ్వానించి సత్కరించారు. వారి కుటంబసభ్యులు, పోలీసు అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రాఫిక్ ఏసీపీ జాన్ మనోహర్, ఆఫీస్ సుపరెండెంట్ ఎల్.సత్యారావు, హెచ్‌సీ జి.శ్రీనివాసరావు, వి.కనకప్రసా ద్‌లను సత్కరించారు. ఈ సందర్భంగా సి.పి ట్రాఫిక్ ఏ.సి.పి జాన్ మనోహర్ సేవలను కొనియాడారు. పోలీస్ శాఖలో 40 ఏళ్ళ సుదీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. కుటుంబ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.

6 నుండి శివరాత్రి ఉత్సవాలు

విశాలంధ్ర - అచ్యుతాపురం: మండలంలో హరిపాలెం గ్రామంలో శ్రీశ్రీ హరిగిరిపై కొలువై ఉన్న ఉమా పార్థివలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మార్చి 6 నుండి 10వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ వరాహ నరసింహ జిమ్ యూత్ ఆధ్వర్యంలో శివరాత్రి మహెూత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 29 శివ మాలధారణ, మార్చి 4న శివయ్య భారీ అంబలం పూజ, 6న శివలింగ ప్రతిష్టాపన, మెట్ల పూజ, భజన కార్యక్రమం, 8వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా శివలిం గమునకు రుద్రాభిషేకం, మధ్యాహ్నం అన్నసమారాధన, రాత్రి లింగోద్భవ అభిషేకములు, 10న సాయంత్రం శివలింగమును గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేసి శివలింగం నిమజ్జనం అత్యంత వైభవంగా చేశారు.

తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన భవనంలోని తరగతి గదులను గురువారం ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సౌకర్యాలపై ఆరా తీశారు. విశాఖ డెయిరీ ఆర్థిక సహాయంతో నిర్మించిన నూతన భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎలమంచిలి తిరునాథ స్వామి ఆలయం వద్ద ఉన్న సన్యాసమ్మ చెరువు పార్కును, కొత్తగా నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి, వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, ఎంపీపీ గోవిందు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించుకుందాం: ఎంపీపీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల దొడిపుట్టు, వనుగుమ్మ పంచాయతీ పరిధిలో గల సిందిపుట్టు, పనస గ్రామాలలో స్థానిక ఎంపీపీ అరిసెల సీతమ్మ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి ప్రజలకు సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి, గ్రామాల మౌలిక సదుపాయాల కల్పన, జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని గూర్చి వివరించారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గిరిజన నిరుపేద కుటుంబాల బతుకులు పూర్తిగా మార్చే విధంగా

జగన్మోహన్ రెడ్డి ముందడుగు వేస్తున్నారని మళ్ళీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ2 సిరగం భాగ్యవతి, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబందు, మండల సోషల్ మీడియా కన్వీనర్ పాంగి పులిరాజు, స్థానిక సర్పంచ్ దోడిపుట్టు వసంత, ఎంపీటీసీ వంతల సాహిత, వనుగుమ్మ సర్పంచ్ మిల్కి, మాకవరం సర్పంచ్ గంగాధర్, జోలపుట్టు సర్పంచ్ నీలకంఠం, సుజన కోట ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, జర్జుల సూపర్ సర్పంచ్ పాంగి పద్మారావు, అప్పారావు, భగత్రం, పార్టీ నాయకులు జయదేవ్, దేవా, శ్యామ్, శివ, పిత్బాస్, గ్రామ సచివాలయ కన్వీనర్లు జి.రాంప్రసాద్ పాల్గొన్నారు.

కోరమండల్‌లో సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర - మల్కాపురం: కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో సీఎస్సార్ విభాగం ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ గురువారం నిర్వహించారు. ఆర్డీఓ హుస్సేన్ ప్రారంభించారు. సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, ఏయూ జర్నలిజం ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, జ్ఞానసుందరం, రెడ్డిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సుమారు 30 పాఠశాలల విద్యార్థులు 150 ప్రాజెక్టులను ప్రదర్శించారు.

నేటి నుంచి చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలు గుర్తింపు

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో సూక్ష్మ చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలు సర్వే మార్చి 1 నుండి 20 వరకు గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా నిర్వహించబడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు.

స్పెషల్ డీఎస్సీ సాధనే లక్ష్యం

విశాలాంధ్ర - అనంతగిరి: ప్రత్యేక గిరిజన స్పెషల్ డిఎస్సీ సాధననే తమ లక్ష్యమని డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కో కన్వీనర్ చంటి, మండల కన్వీనర్ చందర్ తెలిపారు. మార్చి 4న చలో పాడేరు జయప్రదం చేయాలని కోరుతూ అనంతగిరి టోకూరు, కొండిభ, కొత్తూరు పంచాయతీ ల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగులతో మాట్లాడుతూ జీవో నెంబరు 3 పునరుద్ధరణ చేసి గిరిజన స్పెషల్ డీఎస్సీ ఏర్పాటు చేసి అన్ని శాఖల్లో శత శాతం గిరిజనులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సార ఆమెష్, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

సంత ఆశీలు వేలం పాట ఖరారు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతాపురం పంచాయతీ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో టి.సురేష్ కుమార్, సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు సమక్షంలో గురువారం వారపు సంత ఆశీలు వసూలుకు బహిరంగ వేలంపాట నిర్వహిం చారు. గల్లా సన్యాసి నాయుడు రూ.8 లక్షల 75000కు పాట పాడి ఆశీలు వసూలును 2024 - 25 సంవత్సరానికి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి సిహెచ్ శ్రీరాములు నాయుడు, పంచాయతీ కార్యదర్శి అమ్మాజీ, గ్రామ పెద్దలు కూలిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ఐటీలో ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం: నడింపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల యూనిట్ ఆధ్వర్యంలో ఆనందపురం మండలంలో గల కణమం గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరం ముగిసింది. ప్రభుత్వ స్కూల్‌లో పిల్లలకు వివిధ ఆటల పోటీలు, రచన పోటీలు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విజేతలకు సర్పంచ్ అప్పల రాము బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ఐటీ ప్రిన్సిపల్ డాక్టర్ శంభు ప్రసాద్, డైరెక్టర్ రాజు మురగ దాస్, ఎన్ఎస్ఎస్ పీఓ హరగోపాల్, పీడీ దిల్లేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సత్కారం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఉక్కులోని సీఎంఎం విభాగం జనరల్ ఫోర్మెన్స్ బి.స్వామినాథం, ఓ.వీ.రమ ణల పదవీ విరమణ సభ నిర్వహించారు. కర్మాగార ప్రగతికి వారు చేసిన కృషిని వలువురు కొనియాడారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించి అందరి మధ్య మంచివారిగా మెలగి నేడు పదవి విరమణ చేయటం బాధగా ఉందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి నగేష్‌కుమార్, జారెడ్డి, నాగవర్ధన్, నాయకులు నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, వాసు, ప్రకాష్, గంగవరం గోపి, చిన్న వెంకటేశ్వర్లు, వరహా లరెడ్డి, శ్రీను, రామ్మోహన్‌రావు, నాయుడు పాల్గొన్నారు.

శతాబ్ధాల కల సాకారం..

తాచేరు నదిపై వంతెన నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన

విశాలాంధ్ర - వి.మాడుగుల: శతాబ్ది కాలం నాటి నుండి కలగానే మిగిలిన తాచేరునదిపై వంతెన ఎట్టకేలకు నిర్మాణానికి ఎట్టకేలకు నోచుకోనుంది. రూ.3.40 కోట్ల రూపాయల పిఎంజిఎస్‌వై నిధులతో మాడుగుల నుండి సాగరం కాలనీ దారిలో వెళ్లే 1.5 కిలో మీటర్ల పొడవున వంతెన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మించనున్న ఈ వంతెన ద్వారా 20 గ్రామల ప్రజలకు రాకపోకలకు ఆటంకం లేకుండా ఉండ నుందన్నారు. ఈ నదిపై వంతెన నిర్మాణ పనులను మంత్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారికి సూచన చేశారు. ఈ నిర్మాణంలో పనిచేసే కార్మికులకు మేమున్నామని, అండగా నిలిచి, గ్రామస్తులందరూ తోడుగా నడవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మాడుగుల గ్రామంలో రూ.9.92 కోట్ల నిధులతో నిర్మించిన ఇంటింటికి కుళాయిలను ప్రారంభించారు. తాటిపర్తి గ్రామంలో 23.94 లక్షల రూపాయల వైయస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించి, ఆవరణ మొక్కలను నాటారు. అనంతరం సాగరం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట రాజారాం, మండల పార్టీ అధ్యక్షులు రామ ధర్మాజ, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పర్యాటకానికి సౌకర్యాలు కల్పిస్తున్నాం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటికప్పుడు వివిధ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పేర్కొన్నారు. బీచ్ రోడ్డులో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన 12 సర్క్యూట్ టూరిజం బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభి ంచారు. విజయవాడలో మరో 6 బస్సులను దేవాదాయ శాఖ మంత్రి ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ యాత్రికులకు వారి ప్యాకేజీ టూర్లు, సర్క్యూట్లు, హెూటళ్లు, దర్శన సదు పాయం ద్వారా యాత్రికులకు అత్యంత సంతృప్తిక రంగా సౌకర్యాలను అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్ర మంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, కె.రవిబాబు, ఏపీటీడీసీ చైర్మన్ డా. ఎ.వరప్రసాద్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ కె. కన్నబాబు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సివిల్ ఇంజినీరింగ్ రంగంలో అపార అవకాశాలు

విశాలాంధ్ర - మధురవాడ: సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అపార అవకాశాలు ఉన్నాయని డాక్టర్ ఎ.సాయిబాబా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సముద్రాలపై నిర్మించే వంతెనలు, అటవీ ప్రాంతాలలో కొండలను తొలచి నిర్మించే రైల్వే టన్నెల్స్, విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, నీటిని నిల్వ చేసే ఆనకట్టలు సివిల్ ఇంజనీరింగ్ గొప్పతనాన్ని తెలుపుతా యన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ డి.ముకుంద్, విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశోధనా ప్రాజెక్టులు, కన్సల్టెన్సీ సేవలు వివరించారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.చందనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరి మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

విశాలాంధ్ర - అరకులోయ: మండలంలోని చొంపి గ్రామంలో సిబిటిఎంఐ, జాయ్ మినిస్ట్రీస్ ఆఫ్ ది గాస్పెల్, న్యూ లైఫ్ ఫౌండేషన్ రామచంద్రపురం ఆధ్వర్యంలో గురువారం గిరి మహిళలకు ఉచితంగా టైలరింగ్‌పై శిక్షణ కల్పించి సర్టిఫికెట్లను అందజేసి, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థల ప్రతినిధులు తలారి అలెగ్జాండర్, తలారి ప్రిస్కిలా మాట్లాడుతూ గిరి మహిళలకు స్వయం ఉపాధి కల్పించేం దుకుగాను ఈ సంస్థల ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ కల్పించడంతోపాటు కుట్టుమిషన్లు కూడా అందజే శామన్నారు. ఎటువంటి రుసుము తీసుకోకుండా ఉచితంగానే పంపిణీ చేస్తామన్నారు. అనంతరం హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ అసోసియేషన్ రాష్ట్ర ఏజెన్సీ మహిళ అధ్యక్షురాలు కే.కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రాజెక్ట్ తీసుకురావ దానికి తనకు అవకాశం ఇచ్చిన తలారి అలెగ్జాం డర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆ సంస్థ ప్రతినిధులు, చొంపి పాఠశాల ఉపాధ్యాయులు కన్న బాబు, సింహాచలం, గ్రామ పెద్దలు జీన్నబంధు, విజయ్ కుమార్, ఆనంద్, శ్రీనివాస్, జ్యోతి, గిరిజనులు పాల్గొన్నారు.

కాపులకు వైసీపీ అభయ హస్తం

కాపు సామాజిక భవన శంకుస్థాపనలో నేతలు

విశాలాంధ్ర - పీఎం పాలెం: రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో భీమిలి నియోజకవర్గం పరిధిలో గల ఎండాడలో మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాపు సామాజిక భవనం నిర్మాణం శంకుస్థాపన చేశారు. అనంతరం అర ఎకరంలో అంచనా విలువ రూ. 50 కోట్లు రూ.లతో నిర్మించబోయే కాపు సామాజిక భవనంకి వైవి సుబ్బారెడ్డి అవంతి వేద పండితులు మంత్రోచ్చా రణ మధ్య భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్ళ నుంచి కాపులు చాలాకాలం కల అయిన కాపు సామాజిక భవనం నిర్మాణం పట్టువదలని విక్రమార్కుడులా ముఖ్యమంత్రిని అడిగి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సామాజిక భవనం నిర్మాణం జరగడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జీవీఎంసీ మేయర్ గొలగాని హరి కుమారి, విశాఖ పార్లమెంటు సభ్యులు యంవివి సత్యనారాయణ, నార్త్ సమన్వయ కర్త కేకే రాజు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, విశాఖ జిల్లా కాపునాడు అధ్యక్షులు తోట రాజీవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండ రాజీవ్ గాంధీ, జీవీఎంసీ వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, మాజీ కార్పొరేటర్ పీల ఉమారాణి, కాపు నేతలు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల అమలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతాయని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఇరుపక్కల ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాల క్యాలెండరు పంపిణీ చేశారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు, ప్రతి ఏటా రైతుకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు రూ.1500, మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తారని తెలిపారు. టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనితకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడిపి పట్టణ ఉపాధ్యక్షుడు చిరుకూరి పేర్రాజు, రాజాన ఆది తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి

విశాలాంధ్ర - నర్సీపట్నం: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నర్సీపట్నం నియోజకవర్గానికి వచ్చి బస చేశారు. చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలం జెపి అగ్రహారంలో సుర్ల దేముడమ్మ అనే వృద్ధురాలు చంద్రబాబు అరెస్టుకు గుండె ఆగి మృతి చెందిందని తెలుసుకొని ఆమె పరామర్శించి 3 లక్షలు ఆర్థికసాయం అందించారు.

26 నుండి సుదర్శన నారసింహ మహాయజ్ఞం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి చెంత ఈ నెల 26 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు సుదర్శన నారసింహ మహాయజ్ఞం జరుగనుంది. యజ్ఞంలో పాల్గొనేందుకు దంపతులకు 3,000/-లు టిక్కెట్ ధర నిర్ణయించినట్లు ఈఓ ఎస్.శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. ఆయన తొలి టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. కొండపైన ప్రత్యేక సమాచార కేంద్రాన్ని గురువారం ఆయన, పాలక మండలి సభ్యులు ప్రారంభించారు.

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - కశింకోట: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గానికి వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి ఘన స్వాగతం లభించింది. మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ ఆధ్వర్యంలో కశింకోట మండల టీడీపీ నాయకులు తదితరులు శ్రీ నూకాంబికా అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాయిల మురళీధర్, నైనం శెట్టి రమణా రావు, ఉల్లంగల రమేష్, ఒమ్మి సత్యనారాయణ, గోకివాడ లోవ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: బీజేపీ ఆధ్వర్యంలో వైసీపీ ప్రజా వ్యతిరేక పోరు యాత్రను కె.కొడపల్లి పంచాయతీ

పరాధేసి పుట్టు గ్రామంలో నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు కొరబోయిని నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా మేధావుల కన్వీనర్ కురుస పార్వతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పలు పథకాలపై అవగాహన కల్పించారు. నిరుపేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని, మారుమూల రహదారి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మార్చి 1వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 395, కేజీబీవీ కళాశాల నుంచి 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. బెంచీలు, విద్యుత్ సదుపాయం, తాగునీరు మరుగుదొడ్లుతో పాటు పలు రకాల సౌకర్యాలను కల్పించారు. పరీక్షలు జరుగుతున్న గదుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గతంలో దుంబ్రిగూడ నుంచి అరకులోయకు సుమారు 16 కిలోమీటర్లు దూరం వెళ్లి పరీక్షలు రాయాల్సి వచ్చేది. ఇప్పుడు పరీక్షా కేంద్రం మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు కష్టాలు తప్పాయి.

బీసీ రోడ్డులో ట్రాఫిక్‌ను నియంత్రించాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: బీసీ రోడ్డులో భారీ వాహనాలు రోడ్డుకు ఇరువైపులా నిలుపుదల చేయడంతో ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలని ఉక్కు కర్మాగారం సేఫ్టీ డిపార్ట్మెంట్ డీజీఎం శ్రీరామ్ ప్రసాద్‌కి నాయకులు వినతి పత్రం అందజేశారు. గతంలో సేఫ్టీ అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పుడు హెూం గార్డులను పెట్టి కొంతవరకు ట్రాఫిక్‌ను నియంత్రించారని, ఇప్పుడు తగు చర్యలు తీసుకో వాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పులి వెంకట రమణా రెడ్డి, దొమ్మేటి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : శుక్రవారం నుండి జరిగే ఇంటర్మీడియేట్ పరీక్షలు సజావుగా జరిపించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధిలతో గురువారం నిర్వహించిన వెబ్ఎక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రతీ పరీక్షా కేంద్రంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు వుండాలన్నారు. నిరంతర విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో వుంటుందన్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు బందోబస్త్ తో పరీక్షా కేంద్రాలకు తీసుకు వెళ్ళి 9-00 గం. తెరవాలని ఆదేశించారు. ప్రతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సిసి కేమేరాలను పరిశీలించాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి వెళ్లేందుకు వీలుగా ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులను నడపాలని ఆర్.టి.సి. డి.యం.ను ఆదేశించారు. కేంద్రానికి 500 మీ.ల దూరం వరకు జెరాక్స్ సెంటర్లను మూయించాలన్నారు. పరీక్షా కేంద్రాల లోనికి వెళ్లేందుకు ప్రత్యేక అధికారులకు తప్ప విలేకర్లతో సహా ఎవరికీ అనుమతి లేదన్నారు. పరీక్షలైన వెంటనే పోస్టు ద్వారా ఆన్సర్ పత్రాలను పంపించాలన్నారు. పోలీస్, విద్యుత్, అగ్నిమాపక శాఖలు అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ వెబ్ఎక్స్ సమావేశంలో ప్రాంతీయ ఇంటర్మీడియేట్ అధికారి సుజాత, డి.ఆర్.ఓ. దయానిధి, డిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ హేమంత్, డిపివో శిరీషారాణి, జిల్లాలో గల38 కేంద్రాల ప్రిన్సిపాల్‌లు పోస్టల్, ఆర్టీసీ, పోలీసు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరో అద్భుతమైన లాంచ్‌ను ప్రారంభించిన ఎస్ కాల్మ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దేశంలోని విమానాశ్రయాల్లో ఆతిధ్యం, విలాసవంతమైన సౌకర్యల సంస్థ ఎన్ కాల్మ్ హాస్పిటాలిటీ ఇప్పటికే అద్భుతమైన లాంచ్ సర్వీసుల్ని విమానాశ్రయాల్లో అందిస్తూ ఇప్పుడు హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరో అత్యాధునిక అద్భుతమైన లాంచ్ ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఈ విమానాశ్రయంలో డొమెస్టిక్ డిపార్చర్స్, లెవెల్ ఈ దగ్గర ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధి వికాస్ శర్మ చెప్పారు. సందర్శకులు ప్రయాణీకుల కోసం, అందరూ ఊహించిన దానికంటే అద్భుతంగా, సౌకర్యవంతంగా టాప్-టైర్ సౌకర్యాలతో రౌండ్-ది-క్లాక్ సేవలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. డొమెస్టిక్ డిపార్చర్స్ మధ్యలో ఉన్న ఎన్ కాల్మ్ యొక్క కొత్త లాంజ్ 1794 చదరపు మీటర్ల (19310 చదరపు అడుగులు) విస్తీర్ణంలో 442 మంది అతిథులకు వసతి కల్పిస్తుందన్నారు. ఈ లాంజ్‌లో అత్యాధునికమైన సౌకర్యాలున్నాయని చెప్పారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో 3వ తేదీన చేపట్టే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని డా. భరత్ పిలుపునిచ్చారు. 3వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం సాగర్ నగర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద, గుడ్లవనిపురం అంగన్వాడి కేంద్రం వద్ద, ముసలి పాలెం అంగన్వాడి కేంద్రం వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామని ఆయన తెలిపారు. అలాగే 4, 5, 6 తేదీల్లో ఇంటింటికి వెళ్లి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామని డాక్టర్ భరత్ తెలిపారు. సుమారు వార్డులో 800 మంది చిన్నారులు ఉన్నారని ఆయన అన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని 87వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు అన్నారు. వడ్లపూడి -1 సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది డా. శివయ్య, 87 వార్డు ఇంచార్జ్, గాజువాక క్లస్టర్ -4 మండల అధ్యక్షులు బొడ్డ గోవిండ్, జిల్లా కార్యదర్శి బి సి సెల్ మరియు సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరావు, బొడ్డేటి మోదీనాయుడు, చిత్రాడ వెంకట రమణ, బెల్లంకొండ సీతారామ రాజు,కర్రీ అంజి, కాండ్రేగుల మనోహర్, లివైద్య సిబ్బందిలి మెడికల్ సిబ్బంది డాక్టర్ శివయ్య, స్వరూప, దొరబాబు, గోపి, స్పెషలిస్ట్ డాక్టర్స్, సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సీఓ సూర్యనారాయణ, పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయాలు...విద్యుత్ వైర్లు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలం మామిడి లోవ గ్రామ పంచాయతీలో వేలాడుతున్న విద్యుత్ వైర్లుతో గ్రామస్తులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి వెళ్లే రహదారి పక్కన విద్యుత్ వైర్లు వేలాడు తుండడంతో బస్సులు, భారీ వాహనాలకు విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదాలకు నిలియంగా ఉన్నాయి. ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయని గ్రామస్తులు నిత్యం భయపడుతున్నారు. నివారణ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసిన నేటికీ పట్టించుకోలేదని ప్రమాదాలు జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ బర్రెడ్డి మల్లికార్జునరావుతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

ఎన్నికల ప్రక్రియలో భాగంగా తహశీల్దార్ బదిలీ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండల తహశీల్దార్ సిహెచ్ బంగారు రాజును పెందుర్తికి బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వెంకటరావును పద్మనాభం తాసిల్దారుగా నియమించారు. ఈ ప్రాంతంలో తాసిల్దార్ బదిలీపైన కొత్త తాసిల్దార్ నియామకంపైన స్థానికులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అనకాపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా షఫీ!

విశాలాంధ్ర - పెందుర్తి: అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ వల్లి పోటీ చేయనున్నారు. విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు షఫీ మీడియాకు వెల్లడించారు. ప్రచార కార్యక్రమాలు ప్రారంభించి నాయకులందరినీ సమన్వయం చేసుకొని గెలుపే లక్ష్యంగా పోరాటం చేయాలని షర్మిల తనకు సూచించినట్లు సఫీ తెలియజేశారు. తన వ్యక్తిగత బయోడేటా, సేవా కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ కోసం తాను చేపట్టిన కార్యక్రమాల గురించి పిసిసి అధ్యక్షురాలు సుదీర్ఘంగా చర్చించారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో మంచి ఫలితాలు సాధిస్తామని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.

పెనుమాకమాంబను దర్శించుకున్న పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 88వ వార్డు నరవ సమీపంలోని మేఘాద్రి గడ్డ వద్ద గల శ్రీ పెనుమాకమాంబ అమ్మవారిని జనసేన రూరల్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గురువారం ఉదయం దర్శించుకున్నారు. పార్టీ నాయకులు గళ్ళ శ్రీనివాసరావు, ఒబ్బిన జనార్దన్ శ్రీకాంత్, ఇందల రమణ, ఈశ్వరరావు, అచ్యుత్, భాను, అర్జున్ తదితరులతో కలిసి ఆలయానికి వచ్చిన రమేష్ బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.

రాజకీయ పార్టీలతో ఎన్నికల అధికారులు భేటీ

విశాలాంధ్ర - పెందుర్తి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమైనారు. గురువారం మధ్యాహ్నం కోనేరు రంగారావు సిఫార్సులు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేష శైలజ పెందుర్తిలో రాజకీయ పార్టీలతో సమావేశమై పలు అంశాలను చర్చించారు. నియోజకవర్గంలో ఓటర్ లిస్టులు, పోలింగ్ కేంద్రాలు గురించి వివరించిన డిప్యూటీ కలెక్టర్ రాజకీయ నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామ్ నాయుడు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు కరకదేముడు జనసేన నాయకుడు కాంగ్రెస్ నాయకుడు కొమ్మోజు లక్ష్మోజీ, సిపిఎం నాయకుడు అప్పారావు తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ అధికారులు పాల్గొన్నారు.

మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ సంస్థల వివరాలు సేకరించండి

విశాలాంధ్ర - పాయకరావుపేట: మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ సంస్థల వివరాలు సేకరించాలని ఎంపీడీవో కే.స్వప్న ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండలంలో గల అన్ని గ్రామ పంచాయ తీలలో ఉన్నటువంటి మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ సంస్థల యొక్క వివరాలను సేకరించి వారి ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్లు తీసుకొని వారి యొక్క వివరాలను యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. దీనిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సిహెచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



శాంసంగ్ గెలాక్సీ ఏ15 5+జి వేరియంట్ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ , ఈరోజు కొత్త స్టోరేజ్ వేరియంట్, 6 జీబీ ప్లస్ 128 జీ బీ శాంసంగ్ గెలాక్సీ ఏ15 5+జిని ఆకర్షణీయమైన ధర రూ. 16499కి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త స్టోరేజ్ వేరియంట్ జోడింపు శాంసంగ్ గెలాక్సీ ఏ15 5+జిని కొనుగోలు చేయాలని చూస్తున్న వినియోగదారులకు మరిన్ని ఎంపిక అవకాశాలను అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ స్మార్ట్‌ఫోన్ ప్రస్తుతం 8 జీ బీం256 జీ బీ, 8 జీ బీ ప్లస్ 128 జీ బీ స్టోరేజ్ వేరియంట్‌లలో అందుబాటులో ఉందన్నారు. ఇది బ్లూ బ్లాక్, బ్లూ లైట్ బ్లూ అనే మూడు ఆహ్లాదకరమైన రంగులలో వస్తుంది. కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ప్రకారం 2023లో భారతదేశంలో అత్యధిక విక్రయాలు జరుపుకున్న 5 జీ స్మార్ట్‌ఫోన్ శాంసంగ్ గెలాక్సీ ఏ14 5 జీ యొక్క వారసుడు, శాంసంగ్ గెలాక్సీ ఏ15 5 జీ . శాంసంగ్ యొక్క పరాక్రమాన్ని ఇది ఉదహరిస్తుందన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - చింతూరు: మార్చి 1వ తేదీ నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ జె.ఎలిజబెత్ ఒక ప్రకటనలో తెలియజేసారు. చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో జూనియర్ కళాశాల విద్యార్థులు, స్థానిక ఏపిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు, కస్తూరిభా గాంధీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 469 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 224 మంది హాజరు అవుతున్నారని తెలిపారు.

మహాసేన రాజేష్‌కు టీడీపీ ఇచ్చిన టికెట్‌ను రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ సామాజిక వర్గం పట్ల ఏమాత్రం గౌరవ మర్యాదలు ఉన్నా, తూర్పుగోదావరి జిల్లా, పి. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి టీడీపీ అభ్యర్థిగా పోటీకి నిలబెట్టబోతున్న మహాసేన రాజేష్‌కు ఇచ్చిన టిక్కెట్‌ను వెంటనే రద్దు చేయాలని శ్రమ శక్తి అవార్డు గ్రహీత, వైయస్ ఆర్సీపీ సీనియర్ నాయకులు వి.వి.వామనరావు డిమాండ్ చేశారు. నగరంలో ఒక హెూటల్లో జరిగిన పత్రిక ప్రతినిధులు సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. క్రైస్తవుల సభలో అగ్రవర్ణ అమ్మాయిలను ప్రత్యేకించి బ్రాహ్మణ అమ్మాయిలను ప్రేమించి వివాహం చేసుకుంటే లక్షల్లో బహుమతి ఇస్తానని, అలాగే వారు విదేశాల్లో సుఖంగా బతకడానికి నివాసం కల్పిస్తానని బహిరంగంగా బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచేటట్లు మాట్లాడిన మహాసేన రాజేష్‌కు వచ్చే ఎన్నికల్లో టీడీపీ టికెట్‌ను కేటాయించడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి చర్యల ద్వారా మరోసారి తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణుల పట్ల చులకన భావాన్ని బహిర్గతం చేసినట్లు అయిందని అన్నారు. చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఒక్క బ్రాహ్మణుడికి కూడా టిక్కెట్‌ను ఇవ్వకపోవడం సరి కదా, బ్రాహ్మణుల అమ్మాయిలను చాలా విచక్షణ రహితంగా అవమానించిన మహాసేన రాజేష్ లాంటి వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇచ్చి నిలబెట్టడం అనేది బ్రాహ్మణులను తీవ్రంగా అవమానపరిచి, కించపరిచినట్లు భావించి తెలుగుదేశానికి వ్యతిరేకంగా పోరాటాలుకు సిద్ధం కావాలని యావత్ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ద్రోణం రాజు శ్రీవత్సవ్, ఆకెళ్ళ వెంకటరమణమూర్తి, నందూరి సుబ్రహ్మణ్యం, పి.వి నారాయణ, జోస్యుల సురేష్, రాచకొండ దశరథరామయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలు నిలదీస్తూ బీజేపీ ప్రజాపోరు యాత్ర

విశాలాంధ్ర - కే.కోటపాడు: ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూ ప్రజలకు బిజెపి ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మండల బిజెపి నాయకులు ప్రజా పోరు యాత్రను మండల బి జి పి నాయకులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొట్టాన ఈశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిధులు విడిదల చేస్తుందని అన్నారు దీనిని వైసీపీ ప్రభుత్వం తన సొంత నిధులుగా చెప్పుకుంటూ పబ్బాలు గడుపుకుంటూ ప్రజల కు చేసింది ఏమీ లేదన్నారు. ఈ ప్రజా పోరు యాత్రలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరు తెలియపరచడం జరు గుతుందన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రజా పోరు యాత్ర నిర్వహించడం జరుగుతుంది. కోటపాడు మండలం మర్రివలస, సుదీవలస, గొండుపాలెం బత్తివాణిపాలెం తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బి వి ఎస్ వర్మ, అసెంబ్లీ కో కన్వీనర్ మేడపరెడ్డి శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకులు బివిఎస్ రామకృష్ణ రాజు, మండల బిసి సెల్ నాయకులు దొగ్గ రమణ, ప్రజా పోరి యాత్ర మండల కన్వీనర్ సబ్బవరపు శివ, శివస్వామినాయుడు, మండల కార్యదర్శి ఇమందే సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు పార్వతీ నగర్ రామాలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు గురువారం ఉదయం శంకుస్థాపన చేశారు. కమిటీ అధ్యక్షులు పివి నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎంఎ దివాకర్, వైస్ ప్రెసిడెంట్ లాలం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాము నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని, తద్వారా ఆధ్యాత్మిక చింతన ప్రజల్లో అభివృద్ధి చెందుతుందని ఉద్బోధించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సమాజంలో హిందూ ధర్మం అభివృద్ధికి కృషి చేస్తోందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పెందుర్తి నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళ్యాణ మండపం నిర్మాణానికి తన వంతు సాయం చేస్తానని తెలిపారు.

ఓట్లు 'రంప'లోనే ఉంచండి

విశాలాంధ్ర - రంపచోడవరం: తమ అనుమతి లేకుండా బదిలీ చేసిన ఓట్లను తిరిగి రంపచోడవరం నియోజకవర్గంలోకి తిరిగి రప్పించాలని సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్‌కు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కాఫర్ డ్యాం కట్టడంతో సుమారు 20 గ్రామాల ప్రజలు గోకవరం మండలంలోకి వచ్చేసారు. అయితే తొయ్యేరు దేవీపట్నం గ్రామాలకు చెందిన 2500 ఓట్లను గ్రామస్తుల అనుమతి లేకుండా బదిలీ చేసేసారు. దీనిపై మీడియాలో కథనాలు రావటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది.

దీనిపై విచారణ జరపాలని ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసింది. రాజకీయ దురుద్దేశ్యంతోనే తమ ఓట్లను బదిలీ చేశారని దీనిపై పూర్తి విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

అదే సమయంలో తమ ఓట్లను జగ్గంపేట నియోజకవర్గం నుంచి రంపచోడవరం నియోజకవర్గంకు పంపించి వేయాలని వారు కోరారు. త్వరలోనే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని వైసిపీ నాయకులు పోలిశెట్టి శివ రామ కృష్ణ తదితర నాయకులు తెలిపారు.

ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యం



విశాలాంధ్ర - పరవాడ : దేశంలో ప్రతి కుటుంబం అన్ని అన్ని విధాల అభివృద్ధి చెందడమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని, ఆ దిశగానే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని భారతీయ జనతా పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు స్పష్టం చేశారు. ఆ పార్టీ చేపట్టిన ప్రజా పోరుయాత్ర 2, కార్యక్రమం పరవాడ మండలంలో గురువారం ఉత్సాహంగా సాగింది. భొట్టవానిపాలెంలో గ్రామ దేవత మరిడిమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించిన రామనాయుడు మాట్లాడారు. గత పదేళ్లుగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేయూతనిచ్చాయన్నారు. బిజెపి అనకాపల్లి జిల్లా కార్యదర్శి పట్టాభి ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేశంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని వెల్లడించారు. అనంతరం రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేట పరవాడ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ఏరియాలో ప్రజా పోరు యాత్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జేవిఎస్ రాజు, కార్యదర్శి ముత్యాల అప్పారావు, పి.భోనంగి సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్, ఓబిసి నాయుడు, పార్టీ నాయకులు దాలిపోయిన సన్యాసిరావు చిరుకునాయుడు, ఎం.వీరునాయుడు సోమశేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టాస్కఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - దేవీపట్నం: దేవిపట్నం మండలం ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఇందుకూరుపేట సబ్ సెంటర్ శరభవరం సబ్ సెంటర్ నందు డి టి ఎఫ్ (డిస్ట్రిక్ట్ టాస్కోర్స్ టీం) ఎన్ హెచ్ ఎం ఆకస్మిక తనిఖీ చేపట్టడం జరిగింది. ఈ సబ్ సెంటర్లలో అందుబాటులో ప్రజలకు అందుతున్న సేవలను గర్భిణీలకు అందుతున్న సర్వీస్ లను ఏఎన్ఎంలు మెయింటెన్స్ చేస్తున్న రికార్డులను ఆర్ సి హెచ్ రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సిబ్బంది గ్రామంలో ఇంకా మెరుగైన సేవలు అందించి ప్రజల చేత మన్ననలను ను పొందాలని సిబ్బందికి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో డిపిఓ ఎస్ సతీష్ ఎస్ ఓ జే కైలాస్ డిపిహెచ్ఎన్ఓ భూలోకమ్మ టిపిఓ సంజీవ్ ఇందుకురిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది వైద్యాధికారిని యం సరస్వతి, పీహెచ్ఎన్ లలితా కుమారి, ఎంపిహెచ ఈఓ కోసు శ్రీనివాసరావు, ఫార్మసిస్ట్ స్వామి, హెచ్ వి వసంత, సబ్ సెంటర్ ఏఎన్ఎం బి మంజుల రెడ్డి, విజయ, సచివాలయం ఏఎన్ఎం కారం సత్యవతి, ఊర్మిళ, శారద, హెల్త్ అసిస్టెంట్ ఏవి రమణ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శరత్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెదగంట్యాడలోని శరత్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రోజు సైన్స్‌తో ముడిపడి ఉందని ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు మన అవసరాలు తీర్చే అన్ని వస్తువులను సైన్స్ ఆధారంగానే మన శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి కనుగొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పులి వెంకట రమణారెడ్డి, స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ రాము పాల్గొన్నారు.

సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో కనితిరోడ్డు సిద్దార్థ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన లిసైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్‌ను గాజువాక ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(జిప్సా) అధ్యక్షుడు పాలవలస భాస్కర రావు ప్రారంభించి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపయోగ పడతాయని తెలిపారు. 200మంది విద్యార్థులచే సుమారు 80 ప్రాజెక్టులు నిర్వహించారు. కార్యక్రమంలో జిప్సా కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మురళీ సుందర్, తల్లిదండ్రులు, విద్యార్థులు సందర్శించారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: జీజీఎంపీ ద్వారా నిర్మిస్తున్న సిసి రోడ్లను పంచాయితీ రాజ్ డిఈ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. రాజవొమ్మంగి 99 బిల్డింగుల రోడ్డులో వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నిర్మించే రోడ్డు, రవీంద్రనగర్ వద్ద నిర్మించే రోడ్డును పరిశీలించారు, నాణ్యతలో రాజీ పడవద్దని నిర్వాహకులకు తెలిపారు. నాణ్యతతో నిర్మిస్తే రోడ్డు లైఫ్ 50 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఆయన వెంట ఏఈ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది నాని, వెంకీ, లోవప్రసాద్ ఉన్నారు.

ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న పార్కు వద్ద ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ సెస్ గ్రాంట్ నుంచి రూ.60లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిలో 46 లక్షలతో ఒక ఆఫీసు రూమ్, ఒక స్పోర్ట్స్ రూమ్, టాయ్‌లెట్ బ్లాక్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, చోటు, వైసీపీ జిల్లా కమిటీ సభ్యురాలు కొణతాల వరలక్ష్మి, అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన బేటి బచావో... బేటి పడవో కార్యక్రమంలో హాజరయ్యారు. సిడిపివో మేరీ సువార్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క అధికారి కూడా జీవో నెంబర్ 31, 39పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్డీవో జయరాం మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోని బాల్య వివాహాలను అధికారులు అరికట్టాలని ఈ ఆరు నెలల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 12 బాల్య వివాహాలను అరికట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ అనంత లక్ష్మీ, ఎంఈఓ తలుపులు, డేవిడ్ రాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల ఓట్ల బదిలీ అక్రమం

విశాలాంధ్ర - రంపచోడవరం: ఓటర్లకు సమాచారం లేకుండానే దేవిపట్నం మండల నిర్వాసితుల ఓట్లను జగ్గంపేట నియోజకవర్గంలోకి మార్చివేయడం అక్రమమని సిపిఎం రంపచోడవరం జిల్లా కమిటీ పేర్కొంది. సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోత రాంబాబు, వాణీశ్రీ మాట్లాడుతూ దేవిపట్నం, తొయ్యరు గ్రామాలకు పునరావాసం పూర్తికాకుండానే వారి ఓట్లను రంపచోడవరం నియోజకవర్గం నుండి జగ్గంపేట నియోజకవర్గానికి ఎలా మార్పు చేస్తారని ప్రశ్నించారు. పైగా ఓటర్లకు కనీస సమాచారం కూడా లేకుండా 2400 మందిని నియోజకవర్గం మార్చడం అధికార వైసిపి అక్రమాలకు ఇదో ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. దేవిపట్నం మండల ఓటర్ లిస్ట్‌పైన తక్షణమే జిల్లా కలెక్టర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

బిజినెస్ వేల్యూ డేస్‌ను ప్రకటించిన అమేజాన్ బిజినెస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అమేజాన్ బిజినెస్ తమ వ్యాపార కస్టమర్స్ కోసం 26 ఫిబ్రవరి నుండి 1 మార్చి 2024 వరకు తమ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం, బిజినెస్ వేల్యూ డేస్ ప్రారంభాన్ని ప్రకటించింది. స్మార్ట్ వాచెస్, హెూమ్ అండ్ కిచెన్ ఉపకరణాలు, ల్యాప్ టాప్స్, ఆఫీస్ ఫర్నిచర్, సెక్యూరిటీ కెమేరాలు, స్మార్ట్ టీవీలు, మరియు ఇంకా ఎన్నో అలాంటి ఉత్పత్తుల పై ఈ కార్యక్రమం సాటిలేని డీల్స్ మరియు ఆఫర్స్ ను ఆనందించే ఔత్సాహిక బిజినెస్ కస్టమర్స్ కు అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. బిజినెస్ కస్టమర్స్ ల్యాప్ టాప్స్, మానిటర్స్, స్మార్ట్ వాచెస్, ఆఫీస్ ఫర్నిచర్, చిన్న మరియు పెద్ద ఉపకరణాలు, సెక్యూరిటీ కెమేరాస్, డెకార్ మరియు ఫర్నిషింగ్ ఉత్పత్తులు, స్మార్ట్ టీవీలు మరియు ఇతర ఆఫీస్ ఇంప్రూవ్ మెంట్ వంటి లక్షలాది ఉత్పత్తులలో 70 శాతం వరకు డిస్కౌంట్ ను ఆనందించవచ్చు. క్రమేణా, బిజినెస్ కస్టమర్స్ ఈ ఉత్పత్తుల పై రూ. 49999కి పైగా చేసిన తమ ప్రీ-పెయిడ్ ఆర్డర్స్ పై రూ. 5000 వరకు అదనపు క్యాష్ బాక్ కూడా పొందవచ్చు.

నాడు నేడు పనులలో నిబంధనలకు నీళ్లు

విశాలాంధ్ర - అనంతగిరి: నాడు నేడు పనులలో నిబంధనలు పాటించకుండా నిబంధనలకు నీళ్ల వదిలి పనులు జరిగించిన వ్యవహారాలు వెలుగు చూస్తున్నాయి. మండలంలో మారుమూల ప్రాంతంలో ఉన్న పాఠశాలల్లో జరిగిన నాడు నేడు పనులు ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు జరిగించినట్లు కనిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ మండలంలో గల బుడ్డిగరువు పాఠశాల లో నాడు నేడు పనులకు గాను సుమారు తొమ్మిది లక్షలు నిధులు మంజూరు అవ్వగా మొత్తాన్ని ఉపాధ్యాయులు పాఠశాల ఖాతా నుంచి విత్ డ్రా చేశారు. దీనికి సంబంధించి పనులు చేపట్టి కేవలం 15 పిల్లర్లు వాటి పునాదులు మాత్రమే వేసి తొమ్మిది లక్షలు ఖర్చు అయినట్లు చెబుతున్నారు. స్థానికులు, అధికారులు సైతం చెబుతు న్నారు. అయితే ప్రభుత్వం నాడు నేడు పనులకు గాను కొంత నిర్ణీత సొమ్మును మాత్రమే కేటాయించిన పనులకు వాడాలని నిబంధన ఉందని దీనిని ఉల్లంఘించి ఆయన ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు మించి ఖర్చుపెట్టినట్లు లెక్కలు చూపారని గిరిజన సంక్షేమ శాఖ ఏఈ గణేష్ తెలిపారు. ఆయనకు పలుమార్లు నోటీసులు సైతం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై మండల విద్యా శాఖ అధికారి బాలాజీ వద్ద వివరణ కోరగా పలుమార్లు దీనిపై నోటీసులు ఇచ్చామని ఉన్నతాధికారులు దృష్టికి సైతం తీసుకువెళ్లామని ఉపాధ్యాయుడు స్పందించడం లేదని ఆయన చెప్పారు. నిబంధనలకు మించి నిధులు ఖర్చు పెట్టినట్లు చూపిన లెక్కలను సమర్పించిన బిల్లులను సైతం చెల్లవని రిజెక్ట్ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ ఉపాధ్యా యులలో ఎటువంటి చలనం లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇటువంటి అవకతవకలపై దృష్టి సారించి నాడు నేడు పనులు పగడ్బందీగా జరిగే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోతో వైసీపీకి వణుకు

విశాలాంధ్ర చింతపల్లి :- తెదేపా జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను చూస్తే వైకాపా ప్రభుత్వానికి వణుకు పుడుతుందని తెదేపా ఉమ్మడి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలోని ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయితీ కోరుకొండ, చెరువూరు, దిగజనబ, లమడం పల్లి , తడ్డాపల్లి, బూరుగుబయలు, బలపం గ్రామాల్లో గురువారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో బడికోస్త పథకం ద్వారా విద్యార్థులకు 5 .63 లక్షల సైకిళ్ళు పంపిణి చేసిన ఘనత తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిది అయితే అమ్మఒడి ని ఆంక్షల ఒడి గా మార్చేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేసిన ముఖ్యమంత్రి వై .ఎస్ జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు. గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఐ .టి డి ఏ ల్లో 122 బైక్ అంబులెన్స్ సేవలను అందుబాటులో టీడీపీ ప్రభుతం చేస్తే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ నిరక్ష్య ధోరణితో ప్రవర్తిస్తుంది అన్నారు. మాజీమంత్రి మణికుమారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయంలో వేసిన రహదారులు మినహా, 2900 గ్రామాల్లో సింగిల్ లైన్ విద్యుత్, ప్రతి అడబిడ్డ కు చంద్రన్న పెళ్లి కానుక ద్వారా నూతన వధూవరులకు చంద్రబాబు పెద్దన్నలా ఆర్థిక సాయం చేస్తే దానిని కూడా ఆంక్షల కనుక గా మార్చేసిన ఘనపాటి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను చూస్తేనే వైకాపా ప్రభుత్వానికి ఆ పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. టీడీపీ, జనసేనలు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి గ్రామానికి మేనిపెస్టోను తీసుకెళ్లి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే బలపం పంచాయితీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకాయమ్మ, చిట్టిబాబు, పంచాయతీ అధ్యక్షులు నారాయణ, సాంస్కృతిక విభాగం నాగబ్బాయి, పాడేరు మాజీ ఎంపీపీ పిన్నయ్య దొర, బూత్ నెంబర్ తెల్లన్న దొర, టీఎన్ఎస్ఎఫ్ వినోద్, ముర్ల సత్తిబాబు తెలుగు మహిళలు నాయకులూ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా బిజెపి ప్రజాపోరు యాత్ర

విశాలాంధ్ర - సీలేరు: వైసిపి ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా బిజెపి ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తున్నామని బిజెపి పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు తెలిపారు. గురువారం జీకేవీధి మండలం సీలేరు పంచాయితీలో చింతపల్లి క్యాంప్, సీలేరు, పార్వతినగర్, బుసికొండ, వలసగెడ్డ గ్రామంలో ప్రజా పోరు యాత్ర మండల అధ్యక్షులు వనపల జోగిరాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జన్ మన్ పథకం లబ్ధిదారులతో కలిసి వారికి సకాలంలో బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఏడాదికి జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేదం వంటి హామీలు ఇచ్చి విస్మరించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటు ఇళ్లను వైసిపి స్టిక్కర్ పెట్టుకొని గొప్పలు చెబుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి 14,15 ఆర్థిక సంఘం నిధులను సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకురీ శేఖర్, బీజేపీ పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వరరావు, జిల్లా యువ మోర్చా కార్యదర్శి పొటుకూరి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు గేమ్మెలి త్రినాథ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి మొట్టడం లక్ష్మణ రావు ,మండల ప్రధాన కార్యదర్శి తగ్గి వీరభద్రం, జిల్లా కార్యవర్గ సభ్యులు గడుతూరి రాజ్ కోటి, మండల ఉపాధ్యక్షులు అప్పలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిచారు. ఈ సందర్భంగా ఏపీటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ 12వ పిఆర్సిలో భృతి 30 శాతం తక్షణమే చెల్లించాలని, 11వ పిఆర్సి బకాయిలు విడతల వారీగా కాకుండా ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించాలన్నారు. పెండింగ్లో ఉన్న రెండు కొత్త డీఏలు తక్షణమే విడుదల చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేయాలన్నారు. సిపిఎస్ వారి డిఎల మొత్తాలను 90 శాతం క్యాష్ రూపంలో తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సిఎఫ్, ఏపిజిఎల్ లోన్స్, క్లైములు, 11వ పిఆర్సి, డిఎ సరెండర్ లీన్ నగదుగా మార్చుకొనుటకు, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్స్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పెన్షనర్లకు అడిషనల్ క్యాంటమ్ ఆఫ్ పెన్షన్ 70 నుంచి 75 వయస్సు మధ్య వారికి 10 శాతం 75 నుంచి 80 ఏళ్ల మధ్య వారికి 15 శాతం మంజూరు చేయాలన్నారు. టీచర్ల నియామకాల్లో మళ్లీ ప్రవేశపెట్టిన అప్రెంటీస్ విధానం గద్దు చేసి రెగ్యులర్ స్కేల్ లో వారిని నియమించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షనర్ల అన్ని రకాల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అరి.దొర, జిల్లా కార్యదర్శి కె.సత్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.సత్యనారాయణ, డి. నూకరాజు, డి.శంకరరావు పాల్గొన్నారు.

దళిత మహిళపై మంత్రి అమర్నాథ్ దారుణ వ్యాఖ్యలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: దళిత మహిళ, మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అయిన వంగలపూడి అనిత పై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసిపి దళిత నాయకులు చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ అన్న మాటలకు, వంగలపూడి అనిత సరైన సమాధానం చెప్పారని తెలిపారు. వైసీపీకి చెందిన దళిత నాయకులు వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఒకరి గురించి మాట్లాడేటప్పుడు వారి స్థాయి ఏంటో తెలుసుకోవాలని అన్నారు. అనిత పేరు చెప్పుకొని దందాలు చేసిన వారు ఆమె ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. దళితులను దళితులే అవమానించుకోవడం సరికాదన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని, దళితులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు కల్పించారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులకు చెందిన 29 పథకాలు రద్దు చేశారని, వైసిపి నాయకులకు చేతనైతే రద్దు చేసిన పథకాలు పునరుద్దించాలని ముఖ్యమంత్రిని కోరాలని తెలిపారు. మద్యపాన నిషేధం అని చెప్పి నాసి రకం మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలతో వైసిపి ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కశింకోట సత్తిబాబు, సూరా సుబ్రహ్మణ్యం, చిరుకూరి పేర్రాజు, గంపల చినరాజు, బంగారి లక్ష్మణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - హుకుంపేట: నేటి నుంచి ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక సీఐ ఎస్ఎస్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక జూనియర్ కళాశాలో పరీక్షల ఏర్పాటు వసతు లపై ఎస్పీ అదేశాల మేరకు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు జరుగుతు న్న సమయంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీస్ ఫస్టీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. మొత్తం 367 మంది, కస్తూర్బాగాంధీ, ఓకేష నల్, ప్రభుత్వం కళాశాల విద్యార్థు లు పరీక్షలు రాస్తున్నారని ప్రిన్సిపల్ సింహాచలంనాయుడు నీ అడిగి తెలుసుకొన్నారు. పరీక్ష గదుల్లో తాగునీరు విద్యుత్తు సౌకర్యం ఏర్పా టు చేయాలని విద్యార్థిణులకు ఇబ్బందిలు లేకుండా మరుగుదొడ్లు పరిశు భ్రంగా ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే సింహాచలంనాయుడు, కాలేజ్ సిబ్బంది. పోలీస్ సిబ్బంది. పాల్గొన్నారు.

భారత్‌లో యుఎస్ఎస్ఈసీ సోయా ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర/విశాఖపట్నం: యుఎస్ సోయాబీన్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ (యూఎస్ఎస్ఈసీ), భారతదేశంలో సోయా ఎక్సలెన్స్ సెంటర్ (ఎస్ఈసీ)ని ప్రారంభించినట్లు ప్రకటించింది ఇది భారతీయ ఆహారం, వ్యవసాయ రంగాలకు మద్దతు ఇవ్వడానికి ప్రారంభ-వృత్తి మధ్యతరగతి ప్రోటీన్ నిపుణులను లక్ష్యంగా చేసుకుంది. 'స్థిరమైన వృద్ధి. వ్యవసాయ వ్యాపారంలో ఉద్యోగులు, యజమానులకు విద్యాభివృద్ధిని పెంపొందించడానికి, తద్వారా నైపుణ్యం, సామర్థ్యాలను పెంపొందించడానికి ఎస్ఈసీ రూపొందించబడిరది. ప్రపంచ జనాభా 10 బిలియన్లకు చేరుకోవడంతో 20311 నాటికి గ్లోబల్ ప్రోటీన్ డిమాండ్ 15% పెరుగుతుందని అంచనా వేశారు. ఆహారం, వ్యవసాయ రంగాలు మానవ చరిత్రలో అతిపెద్ద ఆహార ఉత్పత్తి సవాళ్లలో ఒకటిగా ఉన్నాయి. ఈ పరిస్థితి సమానంగా ముఖ్యమైన విద్యా సవాలును అందిస్తుంది. భారతదేశంలో సోయా ఎక్సలెన్స్ సెంటర్‌ను ప్రారంభించడం అభివృద్ధి చెందుతున్న అవసరాలకు ప్రతిస్పందనగా ఉంది. యువత భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడానికి వారి నైపుణ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించే 'స్కిల్స్ ఇండియా' చొరవతో సజావుగా సమలేఖనం చేయబడిరది.

శశి కాంపౌండ్‌లో గుర్తుతెలియని పసికందు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం బోయపాలెం జంక్షన్ గురువారం శశి కాలేజ్ కాంపౌండ్‌లో గుర్తుతెలియని పసికందు ఉన్నట్లు సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన జరిపారు. కాలేజ్ వెనుక భాగంలో గుర్తు తెలియని పసికందు చనిపోయి ఉండడం కాలేజ్ యాజమాన్యం చూసి ఆనందపురం పోలీసులకి వివరాలు అందించారు. ఒకరోజు వయస్సు గల పాప ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పెట్టేసి వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. ఆనందపురం సిఐ టి.తిరుపతిరావు, విఆర్ఓ దేవరాజు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాపను పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర - వి . ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాస్ నివాసంలో కార్యదర్శి బుర్రక కన్నారా అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ప్రతి ఎన్నికల బూత్ ఏజెంటు పార్టీ విధించే నిర్దిష్ట లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పార్టీ ఎవరిని అభ్యర్థిగా నియమించిన ఈ నియోజకవర్గ అసెంబ్లీ స్థానాన్ని అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కి జనసేనని పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని ఆయన అన్నారు . ప్రజలందరూ మనకు మద్దతుగా ఉన్నారని టిడిపి ఓటు బ్యాంక్ లో ప్రతి ఓటును టిడిపి గెలుపుకి ఆయుధంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.టిడిపి. జన సేనా కార్యకర్తలు అందరూ ఈ రెండు నెలలు పార్టీ గెలుపుకు తీవ్రంగా కృషి చేయాలని మునుముందు ఉన్నవి మంచి రోజులేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండల నాయకులు ములకాల సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువకులు కార్యకర్తలు మన ఉమ్మడి అభ్యర్థి గెలుపునకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన లే ట్రావెన్యూస్ టెక్నాలజీ

విశాలాంధ్ర /విశాఖపట్నం: లే ట్రావెన్యూస్ టెక్నాలజీ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డి ఆర్ హెచ్ పి)ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)కి దాఖలు చేసింది. ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ల ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది (ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 1). ఇష్యూ ఆఫర్‌లో రూ. 120 కోట్ల వరకు ఈక్విటీ షేర్‌ల తాజా ఇష్యూ ఉంటుంది ("తాజా ఇష్యూ") మరియు షేర్‌హోల్డర్‌లను విక్రయించడం ద్వారా 66,677,674 ఈక్విటీ షేరు వరకు అమ్మకానికి ఆఫర్ లే ట్రావెన్యూస్ టెక్నాలజీ బహుళ యాప్ వ్యూహాన్ని కలిగి ఉన్న బ్రాండ్ ఇ క్సీ గో ద్వారా పనిచేస్తుంది. ఇది బహుళ బ్రాండ్‌లను కలిగి ఉంది నిర్వహిస్తుంది. ఇ క్సీ గో ఫ్లైట్‌లు, ఇ క్షి గో రైళ్లు, కన్ఫర్మ్ టికెట్, అబి బస్ ప్రతి దాని స్వంత యాప్‌లను కలిగి ఉంటాయి.

జీవాల పెంపకంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల వైయస్సార్ అగ్రి ల్యాబ్ ఆవరణలో మాడుగుల ఏరియా పశు వైద్య శాల పరిధిలో ఉన్న చీడికాడ, మాడుగుల మండలాల పశు వైద్యాధికారులు, పారా వెట్ సిబ్బంది, పశు సంవర్ధక సహాయకులు మరియు గోపాలమిత్రలతో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో గురువారం జీవాల పెంపకం లో శాస్త్రీయ యాజమాన్య మెలకువలపై పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్.నరసింహులు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా లింగ నిర్ధారిత వీర్యం, పశు విజ్ఞాన బడుల నిర్వహణ, రైతు భరోసా కేంద్రాల గ్రేడింగ్, 1962 అంబులెన్సు సేవలు, మిల్క్ యాక్ట్ మొదలైన శాఖపరమైన అంశాలపై 2 మండలాల డాక్టర్ల తో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టినాయుడు, పశు వైద్యాధికారులు, పారా వెట్ సిబ్బంది, పశు సహాయకులు మరియు గోపాలమిత్రలు పాల్గొన్నారు.

శ్రీదారాలమ్మ తల్లి దేవాలయం తొలగించడానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -సీలేరు: ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీదారాలమ్మ తల్లి దేవాలయం పున:నిర్మాణానికి సంబంధించి అమ్మవారి దేవాలయం తొలగించడానికి గురువారం అర్చకులు సాగిన నారాయణమూర్తి, కంకిపాటి ప్రసాద్, ఆలయ సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుడు, హనుమాన్ మండపాలు అమ్మవారి దేవాలయంలో కొంతమేర తొలగించారు. దేవాదాయ ధర్మదాయ శాఖాధికారులు అమ్మవారి దేవాలయం నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేయడంతో ఆదివారం శంకుస్థాపన చేయనున్నట్లు అర్చకులు తెలిపారు.

బీజేపీతోనే అభివృద్ధి

విశాలాంధ్ర - హుకుంపేట: గిరిజన ప్రాంతాల్లో నేటి వరకు బాజాపా పథకాలు, నిధులతోనే అభివృద్ధి సాధిస్తుందని బాజాపా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఉమామా హేశ్వరరావు పేర్కొన్నారు. మండ లంలో పెదగరువు గ్రామం వద్ద నుంచి మండల కేంద్రం వరకు ప్రజాపోరు యాత్ర

ముగింపు సంద ర్భంగా బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతపై బాజాపా ప్రభు త్వానికి మక్కువ ఉందని దానిలో బాగంగానే అరకు కు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి కార్యాక్రమా లు చేపట్టిందని తెలిపారు. అరకు రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.14కోట్లు అందించిందని, గిరివిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఏకలవ్య విద్యాలాయాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మన్యంలో అనేక గ్రామాలకు రోడ్లు, సీసీ రోడ్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. నేటి వైకాపా ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చిన నిధులు వినియోగించుకోని తన పేరు పెట్టుకోవాటం గిరిజన ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాజాపా జిల్లా నాయకులు రాజారావు, శాంతి కుమారి, రాఘవేంద్రరావు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎస్సై పర్యటన

విశాలాంధ్ర -సీలేరు: సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన కొండజర్త, తర్నేవాడ

గ్రామాల్లో సీలేరు ఎస్సై రామకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలన్నారు. రహదారి, ఆసుపత్రి, పాఠశాల వంటి ప్రాథమిక అవసరాలు కల్పించకుండా వాటిని గిరిజనులకు దక్కకుండా మావోయిస్టులు అడ్డుకుంటు న్నారన్నారు. వీటిపై పోలీసుశాఖ దృష్టిసారించిందన్నారు. ఒక్కొక్కటికి సమస్యలను తీరుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కొండజర్త గ్రామంలో దారకొండ వైద్యాధికారి డాక్టర్ హిమబిందు సమక్షంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మండిపడిన యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి: తెలుగుదేశం జనసేన పార్టీలు తాడేపల్లిగూడెంలో నిర్వహించిన జెండా సభలో వైసిపి నాయకులు, ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, చేసిన వ్యాఖ్యలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. జీవీఎంసీ 94 వార్డు అప్పల నరసింహ కాలనీ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ నాయకులు విజ్ఞత, వివేకంతో మాట్లాడాలని అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తే ప్రజలు హర్షించరని హెచ్చరించారు. మడత పెట్టేస్తామంటూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడం ఆయన అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. మడత పెట్టాలనుకుంటే వాళ్ల కంటే తామే ఎక్కువగా పెట్టగలమని హెచ్చరించిన నాగేశ్వరరావు తాము సహనం, నీతి, నిజాయితీతో రాజకీయాలు చేస్తున్నట్లు వెల్లడించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్ని వర్గాలకు అనుకూలంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం వైసీపీదేనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మరిన్ని ఎక్కువ ఫలితాలు సాధించబోతున్నామని ఆయన జోష్యం చెప్పారు.